# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA


శనివారం SATURDAY 30.11.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 155 ‖ వెల (Price) రూ.6.50

చతుర్దశి

శనివారం, సూర్యోదయం: 6-30, సూర్యాస్తమయం: 5-40. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ రుతువు కార్తీక మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి ఉదయం 10-31 వరకు, తదుపరి అమావాస్య. నక్షత్రం: విశాఖ పగలు 12-31 వరకు. వర్జ్యం: సాయంత్రం 4-53 నుంచి సాయంత్రం 6-36 వరకు. రాహుకాలం: ఉదయం 9-17 నుంచి ఉదయం 10-41 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-30 నుంచి ఉదయం 7-59 వరకు. అమృతకాలం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-55 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





**పెండ్లికి నిరాకరణ ఆత్మహత్యకు ప్రేరేపణ కాదు**

బంధాల విచ్ఛిన్నం నేరుగా సూసైడ్‌కు ప్రేరేపించదు

యువతి ఆత్మహత్య కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు

› 11



**దివ్యాంగులకు కర్ణాటక కాంగ్రెస్ దగా**


80 శాతం నిధులు తగ్గించిన సర్కారు

వినికిడి పరికరాలు ఇవ్వలేని దుస్థితి

మండి పడుతున్న దివ్యాంగులు

గ్యారెంటీలకే మళ్లుతున్న అన్ని నిధులు!

› 11



దీక్షా దివస్‌ను పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా అల్గునూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కరీంనగర్‌లో శుక్రవారం దీక్షాదివస్ ర్యాలీలో మాట్లాడుతున్న కేటీఆర్‌ను విష్ చేస్తున్న అభిమాని

# తెలంగాణ రక్షకు తప్పదు మరో దీక్ష

## దీక్ష స్ఫూర్తితో కాంగ్రెస్‌ను దించుదాం

- తెలంగాణను అన్ని పార్టీలు మోసం చేసినయి
- కేసీఆర్ లేకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా?
- రాష్ట్రాన్ని నం.1గా నిలిపిన చరిత్ర ఆయనది
- రేవంత్ ఎన్నడన్న జైతెలంగాణ అన్నడా?
- తెలంగాణ కోసం రాజీనామా చేసిండా?
- మాపై 350కి పైగా ఉద్యమ కేసులున్నయి
- రేవంత్ మీద ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా?
- సిద్దిపేట దీక్షా దివస్‌లో మాజీ మంత్రి హరీశ్

› 3



సిద్దిపేటలోని బీఆర్ఎస్ కార్యాలయంలో కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న హరీశ్‌రావు. చిత్రంలో కొత్త ప్రభాకర్‌రెడ్డి, యాదవరెడ్డి, వంటేరు తదితరులు



దీక్షా దివస్ సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణభవన్ వద్దకు ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

- గుజరాత్ గులాములు ఓ పక్క.. ఢిల్లీ కీలుబొమ్మలు మరో పక్క
- వీళ్లతో తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి పొంచి ఉన్న ప్రమాదం
- సమైక్యాంధ్ర సంచులు మోసిన తెలంగాణ ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి
- సోనియా లేకుంటే.. తెలంగాణ అడుక్కుతినేదని సీఎం అంటుండు
- ఉద్యమాన్ని అవమానిస్తున్నడు.. అదానీ తొక్కుకుంట వస్తున్నడు
- భాస్వరమై మండాలె.. ఈ తరంలోనూ ఉద్యమ స్ఫూర్తి నింపాలె
- తెలంగాణ గొంతు బీఆర్ఎస్ ఒక్కటే.. లగచర్ల విజయం ప్రజలదే
- తెలంగాణ దీక్షా దివస్ బహిరంగ సభలో మాజీ మంత్రి కేటీఆర్
- రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా బీఆర్ఎస్ దీక్షా దివస్ సభలు
- ఉద్యమంలా కదం తొక్కిన బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు

› 2

## 'లగచర్ల' భూములు లాక్కునుడు పక్కా!




- 'ఫార్మా విలేజ్'పై వెనక్కి తగ్గిన ప్రభుత్వం
- 'లగచర్ల' ఫార్మా గ్రామాల భూసేకరణ రద్దు
- అయినా రైతల మెడపై వేలాడుతున్న కత్తి
- ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సన్నద్ధం

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని 'లగచర్ల' రైతులు తమ భూములను కాపాడుకునేందుకు చేసిన పోరాటం వృథా అయింది. భూసేకరణపై ప్రభుత్వం ఒక్కరోజులోనే మాట తప్పింది. ఫార్మా విలేజ్ ఏర్పాటు ప్రతిపాదనను విరమించుకుంటున్నట్టు చెప్పి 'మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్క్' ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అంటే లగచర్లలోని రైతుల నుంచి 'భూములను గుంజుకోవడం పక్కా' అని తేల్చి చెప్పింది. పంటలు పండే భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని తేల్చి చెప్పింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ శుక్రవారం ఒక నోట్ విడుదల చేసింది. దీని ప్రకారం, › 14వ పేజీలో





## ఒకే ఘటనపై మూడు ఎఫ్ఐఆర్‌లు ఎందుకు?

- నరేందర్‌రెడ్డిని కేసుల్లో ఇరికించే ప్రయత్నమా?
- మూడు ఫిర్యాదుల్లోనూ నరేందర్‌రెడ్డి పేరులేదు
- ఘటనాస్థలంలో ఆయన ఉన్నట్టు ఆధారాలేవి?
- ప్రభుత్వ వాదన సరిగాలేదు.. హైకోర్టు వ్యాఖ్యలు
- రెండు ఎఫ్ఐఆర్‌లు కొట్టివేస్తూ జస్టిస్ లక్ష్మణ్ తీర్పు

హైదరాబాద్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ): లగచర్ల ఘటనకు సంబంధించి నమోదైన కేసుల్లో పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నట్టున్నదని హైకోర్టు అభిప్రాయపడింది. ఒకే ఘటన మీద మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంపై › 14వ పేజీలో



## పులి దాడిలో యువతి మృతి

- గన్నారంలో పత్తి ఏరుతున్న మోర్లె లక్ష్మిపై పంజా
- తీవ్రగాయాలతో మృతి..
- డీఎఫ్‌వో ఆఫీసు ముందు కుటుంబ సభ్యులు ధర్నా
- పరిహారంగా రూ. 10 లక్షల చెక్కు అందజేత

› 12

## రైతుబంధుకు రాంరాం?

- అత్తెసరు బోనస్‌తోనే సరి.. తుమ్మల వ్యాఖ్యలతో స్పష్టం
- రైతులకు ఏదిమేలో అదే చేస్తామనడంతో అనుమానాలు
- రైతుబంధును తొలగించే కుట్రే అంటున్న అన్నదాతలు



**సన్నవడ్లకు ప్రభుత్వం అందిస్తున్న బోనస్‌తో ఒక్కో రైతుకు రూ.12 వేలనుంచి రూ.15 వేలు అదనంగా వస్తున్నయి. రైతుబంధు కంటే బోనసే బాగుందని చెప్తున్నరు. రైతులు కూడా బోనసే ఇవ్వాలని అంటున్నరు. రైతులకు ఏది మంచిదో చెప్తే ఆ ప్రకారం నిర్ణయం తీసుకుంటాం. - మంత్రి తుమ్మల**

హైదరాబాద్, నవంబర్29 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రైతుబంధుకు కాంగ్రెస్ సర్కారు పూర్తి గా తిలోదాకాలు ఇచ్చినట్టు తెలుస్తున్నది. అరకొరగా కొంతమంది వరి పండించే రైతులకు ఇచ్చే బోనస్‌తోనే సరిపెట్టాలని భావిస్తున్నట్టు స్పష్టమవుతున్నది. తాజాగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యలు ఇందుకు బలం చేకూర్చుతున్నాయి. మంత్రి వ్యాఖ్యలపై తెలంగాణ వ్యాప్తంగా రైతుల్లో చర్చ జరుగుతున్నది. అంతేకాకుండా కాంగ్రె స్ సర్కారు ఇచ్చిన హామీ మేర కు రైతుభరోసా కింద 15వేల సా యం కూడా ఆచరణకు నోచుకోకపోవడంపైనా అన్నదాతలు మండిపడుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమీస్తాపూర్‌లో › 10వ పేజీలో



## రైతు బంధు ఎప్పుడిస్తరు?

- మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ప్రశ్నించిన మహిళా రైతు

చిగురుమామిడి, నవంబర్ 29 : "సార్.. మాకు రైతు రుణమాఫీ కాలే.. రైతుబంధు రాలే.. ఎప్పుడిస్తారు?" అని ఓ మహిళ రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ప్రశ్నించింది. కరీంనగర్ జిల్లా › 10వ పేజీలో

## 'ఫుడ్ పాయిజన్'లో ఆర్ఎస్ ప్రవీణ్ హస్తం

- సెక్రటరీగా ఉన్నప్పటి అనుచరులతో దందా
- ప్రతిపక్ష నేతలపై ఇంటెలిజెన్స్ నిఘా పెట్టాం
- ఆరోపణలు చేస్తే ఎవరినీ వదలం: మంత్రి సురేఖ

› 10

## మతిస్థిమితం లేని మాటలు

- సమస్యను పక్కదారిపట్టించేలా సురేఖ వ్యాఖ్యలు
- వందల కోట్లు వృథా చేసినట్టు తేలితే జైల్లో పెట్టండి!
- ఫుడ్‌పాయిజన్‌పై బీఆర్ఎస్ గురుకుల బాట ఆగదు
- చిత్తశుద్ధి ఉంటే రేవంత్ బహిరంగ చర్చకు రావాలి
- నమస్తే ఇంటర్వ్యూలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ › 10